



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

గురువారం,
ఫిబ్రవరి 19, 2026

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


## 27 ప్రాజెక్టులు, రూ.29,021 కోట్ల


# పెట్టుబడులకు సీఎం ఆమోదం



- ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలో 22,407 ఉద్యోగాల కల్పన
- 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానమే ప్రాతిపదిక కావాలన్న సీఎం
- ప్రాజెక్టుల పురోగతిపై ఇకపై ప్రతినెలా సమీక్షించనున్న ముఖ్యమంత్రి
- విశాఖలో దేశంలోనే అత్యుత్తమంగా 'భారత్ మండపం' నిర్మాణం

ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక ప్రగతిని పరుగులు పెట్టించే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానమే ప్రభుత్వ ప్రాధాన్యత అని, ఆమోదం పొందిన ప్రతీ ప్రాజెక్టు వేగంగా కార్యరూపం దాల్చాలని ఆయన అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. బుధవారం తన క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన 15వ రాష్ట్ర స్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు (ఎస్ఐపీబీ) సమావేశంలో రూ.29,021 కోట్ల విలువైన 27 ప్రాజెక్టులకు ఆమోదముద్ర వేశారు. ఈ భారీ పెట్టుబడుల ద్వారా రాష్ట్రంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా 22,407 మందికి ఉద్యోగావకాశాలు లభించనున్నాయి.

## మదనపల్లె బాలిక హత్యపై సీఎం తీవ్ర విచారం



- నిందితుడిని వదిలిపెట్టేది లేదని కుటుంబానికి భరోసా
- బాలికపై అత్యాచారం చేసి హత్య చేసినట్లు అనుమానం
- నిందితుడిని కఠినంగా శిక్షిస్తామన్న హోం మంత్రి అనిత

# అదే మా ప్రభుత్వ లక్ష్యం


## తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలుపుతాం



- 8 ఏళ్లలో హైదరాబాద్ నెట్ జీరో సిటీ
- రాష్ట్రాన్ని 'క్యూర్, ప్యూర్, రేర్' జోన్లుగా విభజించాం
- ముంబై 'క్లైమేట్ వీక్' సదస్సులో సీఎం రేవంత్‌రెడ్డి
- ఢిల్లీలో ప్రధాని విందులో పాల్గొన్న ముఖ్యమంత్రి
- రేవంత్‌ను ఆప్యాయంగా పలకరించిన మోదీ
- రేపు ఏఐ సమ్మిట్‌లో ప్రసంగించనున్న రేవంత్
- నేడు తెలంగాణ కాంగ్రెస్ నేతలతో అధిష్ఠానం భేటీ

హైదరాబాద్ తెలంగాణను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. ప్రపంచ పర్యావరణ పరిరక్షణలో హరిత ఇంధనమే కీలకమని తెలిపారు. రాష్ట్రంలో హరిత ఇంధనానికి ప్రాధాన్యమిస్తున్నామన్నారు. ముంబైలో మహారాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 'క్లైమేట్ వీక్' సదస్సులో బుధవారం సీఎం రేవంత్ పాల్గొని మాట్లాడారు. దేశంలోని పట్టణాలు, నగరాల అభివృద్ధి, వాతావరణ మార్పులకు అనుగుణంగా చేపట్టాల్సిన చర్యల విషయంలో తెలంగాణ దృక్కోణాన్ని వివరించారు. బొగ్గు, సంప్రదాయ ఇంధన వనరుల వినియోగాన్ని..

- మిగతా 2వ పేజీలో



## విద్య, ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యం

- యుద్ధ ప్రాతిపదికన హాస్టల్ భవనాల మరమ్మతులు చేపట్టండి
- ప్రీ బడ్జెట్ సమావేశాల్లో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



## బాల్క సుమన్‌కు 14 రోజుల రిమాండ్

- 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించిన మంచిర్యాల కోర్టు
- సుమన్‌తో పాటు మరో ముగ్గురిని కూడా జైలుకు తరలింపు
- క్యాతనపల్లి మున్సిపల్ ఛైర్మన్ ఎన్నికల సందర్భంగా జరిగిన ఘటన

# నేడు ఏఐ కీలక సదస్సు

- దేశాధినేతల నుంచి ఏఐ సీఈఓల దాకా పాల్గొననున్న
- అతిరథ మహారథులు సదస్సును ప్రారంభించి ప్రసంగించనున్న మోదీ
- తర్వాత మాక్రాన్, గుటెరస్ తదితరుల ప్రసంగాలు
- దేశాధినేతలు, సీఈఓలతో ప్రధాని వరుస భేటీలు



న్యూఢిల్లీ: ఇండియా ఏఐ ఇంపాక్ట్ కీలక సదస్సు గురువారం ఢిల్లీలో జరగనుంది. రంగాలవారీగా ఏఐ ప్రభావం, దాని సమర్థ వినియోగం, ప్రతికూల ప్రభావాల కట్టడి తదితరాలపై పలువురు దేశాధినేతలు, దిగ్గజ ఏఐ కంపెనీల సారథులు, విద్యావేత్తలు, పరిశోధకులు సదస్సు వేదికగా లోతుగా మేధోమథనం జరపనున్నారు. ఈ ప్రతిష్ఠాత్మక సదస్సు గ్లోబల్ సౌత్‌లో జరగనుండటం ఇదే తొలిసారి. గురువారం ఉదయం ఢిల్లీలోని భారత్ మండపంలో సదస్సును ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభిస్తారు. అనంతరం అందులో పాల్గొంటున్న పలువురు దేశాధినేతలు, ప్రముఖులతో విడిగా సమావేశమై పలు అంశాలపై చర్చిస్తారు. తర్వాత సదస్సును ఉద్దేశించి ఆయన ప్రసంగించనున్నారు. మోదీతో పాటు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయేల్ మాక్రాన్, ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ కూడా సదస్సులో మాట్లాడతారు. పలు ఏఐ దిగ్గజ సంస్థల సీఈఓలు, పారిశ్రామిక ప్రముఖులు తదితరులు తమ అభిప్రాయాలను పంచుకుంటారు.



## మేం మళ్లీ అధికారంలోకి వచ్చాక వడ్డీతో సహా చెల్లించుకోవాల్సి ఉంటుంది

- మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అరెస్టుపై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం
- క్యాతన్‌పల్లి మున్సిపాలిటీని కైవసం చేసుకునే కుట్రలో భాగమే ఈ అరెస్ట్ అని ఆరోపణ
- అధికార పార్టీకి కొందరు పోలీసులు తొత్తులుగా మారారని విమర్శ
- సుమన్‌ను బేషరతుగా విడుదల చేయాలని ప్రభుత్వానికి డిమాండ్

# మంగళగిరి ఎయిమ్స్ స్నాతకోత్సవం

- వైద్యులకు దిశానిర్దేశం చేసిన మంత్రి లోకేశ్
- వైద్య విద్య పూర్తికావడం నిరంతర అభ్యాసానికి లైసెన్స్ లాంటిదని వ్యాఖ్య
- సాంకేతికత సాయం చేసినా, వైద్యుడి స్పర్శలోని స్వస్థత శక్తికి సాటిలేదన్న మంత్రి




వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

వార్త మిర్రర్ తెలుగు డిజిటల్ దినపత్రికలో పని చేయడానికి ఆసక్తి ఉన్న విలేకరులకు ఇదే మా ఆహ్వానం... ప్రజా సమస్యలను వార్తలుగా మలిచే ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరికి వార్త మిర్రర్ మండల, నియోజకవర్గ, జిల్లా కేంద్రాల వారిగా విలేకరులుగా పని చేయడానికి అవకాశాన్ని కల్పిస్తుంది. వార్త మిర్రర్ డిజిటల్ దిన పత్రిక కల్పించే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని విలేకరులుగా మీ ప్రాంత ప్రజా సమస్యలపై ప్రభుత్వ అధికారులను, ప్రజా ప్రతినిధులను ప్రశ్నించండి... ప్రజా సమస్యల పరిష్కారానికై బాధ్యతా గలిగిన జర్నలిస్టులుగా కృషి చేయండి

::: వివరాల కోసం సంప్రదించండి

గణేష్ సాగర్ నెట్వర్క్ ఇంచార్జ్ 9908710655

# మానవసేవే - మాధవ సేవ అని బలంగా నమ్మి 11 సంవత్సరాలుగా నిర్విరామంగా సేవలు

## స్వయ ప్రతిభ, సేవ మౌల్యం, నిరుపేదల పట్ల అపార ప్రేమతో ముందుకు సాగుతున్న యువ నాయకుడు

## నిస్వార్థంగా నిరుపేదల ఆకలి తీరుస్తున్న కృష్ణ గోపాల్ సేవ సమితి అధ్యక్షులు కపిల్ అగర్వాల్



హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్ : గుడిలో పూజించే ఖర్చులతో గుడి బయట నిరుపేదలకు నాలుగు ముద్దల అన్నం పెట్టిన వారికి ఈశ్వరుడికి ప్రీతి పాత్రులు అవుతారని బలంగా నమ్మిన కపిల్ అగర్వాల్, 11 సంవత్సరాలుగా నిరుపేదలకు, అనాథ బాలలకు అన్నదానాలు, ఆలయాల్లో భక్తులకు ప్రసాదం వితరణ కార్యక్రమాలు, చలికాలంలో వృద్ధులకు దుప్పట్ల పంపకాలు, నిరుపేద పాఠశాల విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ అందిస్తూ ప్రజాసేవే పరమావధిగా ముందుకు నడుస్తున్న కృష్ణ గోపాల్ సేవా సమితి అధినేత కపిల్ అగర్వాల్ ఒక దశాబ్దానికి పైగా, నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపడానికి కృష్ణ గోపాల్ సేవా సమితి అంకితభావంతో పనిచేస్తుందని, ప్రతి ఒక్కరి సహకారంతో ఆ భగవంతుని ఆశీర్వాదంతో 11 సంవత్సరాలుగా ఘనమైన నిస్వార్థ సేవను విజయవంతంగా నడుస్తున్న సంస్థ కృష్ణ గోపాల్ సేవా సమితి ప్రతి శనివారం కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయంలో భక్తులకు పులిహోర, దద్దోజనం, ఫ్రూట్స్, వడ, స్వీట్ హల్వా, పలు రకాల ప్రసాదాలు అందిస్తూ ప్రసాద వితరణ కార్యక్రమాన్ని కొనసాగిస్తూ భక్తుల, ప్రజల మన్ననలను పొందిన కపిల్ అగర్వాల్

**ప్రతి అమావాస్యకు వందల మందికి అన్నదాన కార్యక్రమం**

ప్రతి అమావాస్యకు ఓల్డ్ ఏజ్ హోమ్ లో ఆదరణ అనాథ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్న నిరుపేదల ఆకలిని తీర్చడం వల్ల కలిగే సంతృప్తికి మించిన పుణ్యం లేదు అని, దానాల్లో కల్లా అన్నదానం అత్యుత్తమైనదని భావించి అన్నదాన కార్యక్రమాలను నిర్వీర్యంగా కొనసాగిస్తున్న ఏకైక సంస్థ కృష్ణ గోపాల్ సేవా సమితి

**కరోనా విపత్కర పరిస్థితుల్లో కూడా కొనసాగిన సేవా కార్యక్రమాలు**

కరోనా కష్ట కాలంలో ఎందరో నరిపేదలకు అండగా నిలిచిన కృష్ణ గోపాల్ సేవా సమితి, కరోనా కాలంలో బయట అడుగుపెట్టలేని పరిస్థితుల్లో కూడా సేవ సమితి కార్యకర్తలు నిరుపేదల వాడలకు వెళ్తూ భోజనాలను పంపిణీ చేయడం, కాళీ నడకన ఇతర రాష్ట్రాలకు రవాణా సౌకర్యం లేక నడుచుకుంటూ వెళుతున్న లేబర్ కార్మికులకు, ఎండాకాలంలో ఆహార ప్యాకెట్లను, వాటర్ బాటిల్లను, వందలాది చెప్పుల జతలను అందిస్తూ, నాడు కార్మికులకు అండగా నిలిచిన ఏకైక సంస్థ కృష్ణ గోపాల్ సేవా సమితి

**చలి తీవ్రత నేపథ్యంలో నిరాశ్రయులకు దుప్పట్ల పంపిణీ**

ఎల్ బి నగర్, మన్సురాబాద్, ప్రశాంత్ నగర్ పలు ప్రాంతంలో చలి తీవ్రత నేపథ్యంలో ప్రతి సంవత్సరం పేదలకు, వృద్ధులకు, రోడ్డు ప్రక్కన నివసించే నిరాశ్రయులకు దుప్పట్ల పంపిణీ చేస్తూ, నిరుపేదలకు అండగా నిలుస్తున్న కృష్ణ గోపాల్ సేవ సమితి

కృష్ణ గోపాల్ సేవా సమితి భయపడుతున్న అనేక సేవా కార్యక్రమాలు ఇలాగే కొనసాగాలని వీరి సేవలను యువత ఆదర్శంగా తీసుకొని నిరుపేదలకు వృద్ధులకు నిరాశ్రయులకు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ప్రతి ఒక్కరూ సేవా భావాలు పెంపొందించుకోవాలని కోరుతూ


**--- వార్త మిర్రర్ జిల్లా ప్రతినిధి గణేష్ సాగర్**








# మేం మళ్లీ అధికారంలోకి వచ్చాక వడ్డీతో సహా చెల్లించుకోవాల్సి ఉంటుంది



బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను పోలీసులు అరెస్ట్ చేయడంపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇది పూర్తిగా అక్రమ అరెస్ట్ అని, కాంగ్రెస్ ప్రభుత్వం సాగిస్తున్న అధికార దుర్వినియోగానికి పరాకాష్ఠ అని ఆయన మండిపడ్డారు. మంచిర్యాల జిల్లాలోని క్యాతన్‌పల్లి మున్సిపాలిటీని అడ్డదారుల్లో కైవసం చేసుకోవాలన్న దుర్మార్గపు ఆలోచనతోనే కాంగ్రెస్ ఈ కుట్రకు తెరలేపిందని కేటీఆర్ తీవ్రంగా ఆరోపించారు. కేవలం రాజకీయ లబ్ధి కోసం ఇంతటి దిగజారుడు రాజకీయాలకు పాల్పడటం సిగ్గుచేటని విమర్శించారు. ప్రజల ఆశీర్వాదంతో బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని, అప్పుడు కాంగ్రెస్ పార్టీ నేతలు చేస్తున్న ఈ దుర్మార్గాలన్నింటికీ వడ్డీతో సహా చెల్లించుకోవాల్సి వస్తుందని కేటీఆర్ తీవ్ర స్వరంతో హెచ్చరించారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ నేతలు గుర్తుంచుకుంటే మంచిదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ స్పందిస్తూ... "క్యాతన్‌పల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్‌కు స్పష్టమైన మెజారిటీ ఉంది. అయినా సరే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి వివేక్ కలిసి దౌర్జన్యంగా దాన్ని చేజిక్కించుకోవాలని చూస్తున్నారు. ఈ కుట్రలో భాగంగానే సుమన్‌పై అక్రమ కేసులు బనాయించి, ఇవాళ దుర్మార్గంగా అరెస్ట్ చేయించారు. ప్రభుత్వ అప్రజాస్వామిక చర్యలకు వ్యతిరేకంగా క్యాతన్‌పల్లి ప్రజలు సంపూర్ణ బంద్ పాటించి నిరసన తెలిపినా ఈ ప్రభుత్వానికి బుద్ధి రాలేదు" అని విమర్శించారు. కొందరు పోలీసు అధికారులు అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. వారు తమ వైఖరి మార్చుకోకపోతే భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. అక్రమ కేసులో అరెస్ట్ చేసిన బాల్క సుమన్‌ను ప్రభుత్వం తక్షణమే బేషరతుగా విడుదల చేయాలని బీఆర్ఎస్ పార్టీ తరఫున ఆయన డిమాండ్ చేశారు.

## విద్య, ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యం

హైదరాబాద్: ప్రభుత్వం విద్య, ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, ఈ రంగాల వృద్ధికి ఎన్ని నిధులైనా ఖర్చు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం సచివాలయంలో సంక్షేమ శాఖలు, రోడ్డు రవాణా, నీటిపారుదల శాఖ, సివిల్ సప్లయిస్, రోడ్లుభవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల ప్రీ బడ్జెట్ సమావేశాలు జరిగాయి. ఈ సమావేశాల్లో మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, అజహరుద్దీన్ శాఖల వారీ సమీక్షల్లో పాల్గొన్నారు. నిబద్ధతతో ప్రాధాన్యతను గుర్తించి, ఆదాయం ఖర్చుపై దృష్టి సారించి బడ్జెట్ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. సంక్షేమ శాఖలకు సంబంధించి వసతి గృహాలు, గురుకులాల బిల్లులు వేగవంతంగా క్లియర్ చేస్తామని, వసతి గృహాల భవనాల మరమ్మతులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.

## బాల్క సుమన్‌కు 14 రోజుల రిమాండ్

మంచిర్యాల జిల్లాలో తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసిన ఘటనలకు సంబంధించి బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌కు మంచిర్యాల మేజిస్ట్రేట్ కోర్టు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. ఆయనతో పాటు మరో ముగ్గురికి కూడా కోర్టు రిమాండ్ ఆదేశాలు జారీ చేసింది. మంత్రి వివేక్ వెంకటస్వామి కాన్వాయ్‌పై దాడి, పోలీసుల విధులకు ఆటంకం కలిగించారన్న ఆరోపణలతో మంగళవారం రాత్రి ఆయనపై కేసు నమోదైంది. దాంతో పోలీసులు ఆయనను అరెస్ట్ చేసి, కోర్టులో హాజరుపర్చారు. వివరాల్లోకి వెళితే, మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికల సందర్భంగా మంగళవారం ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. ఎక్స్ అఫీషియో సభ్యునిగా ఓటు హక్కు వినియోగించుకోవడానికి వచ్చిన రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ వంశీ కృష్ణ కాన్వాయ్‌ను బీఆర్ఎస్ శ్రేణులు అడ్డుకున్నాయి. ఈ క్రమంలో జరిగిన తోపులాటలో మంత్రి కాన్వాయ్‌పై రాళ్లదాడి జరిగింది. ఈ ఘటనలో మంత్రి ప్రయాణిస్తున్న కారు అద్దాలు ధ్వంసమయ్యాయి. ఈ దాడికి బాల్క సుమన్ నాయకత్వం వహించారని, పోలీసుల బారికేడ్లను స్వయంగా ఆయనే మంత్రి కాన్వాయ్‌పైకి విసిరారని ఆరోపణలు వచ్చాయి.

## ఏడేళ్ల బాలికపై అత్యాచారం, హత్య చేసిన సైకోని ఈ ప్రభుత్వం పట్టుకోలేదు..

మదనపల్లి జిల్లా నీరుగట్టువారి పల్లిలో ఏడేళ్ల బాలికపై అత్యాచారం చేసి, ఆపై హత్యచేసి, డ్రమ్ములో కుక్కిన దారుణమైన ఘటనపై మాజీ సీఎం వైఎస్ జగన్ ఎక్స్ వేదికగా స్పందించారు. బాలిక హత్య మీకు, మీ ప్రభుత్వానికి సిగ్గు చేటు కాదా.. బాలిక కనిపించడం లేదని పోలీసులకు ఫిర్యాదు చేసినా, ఎందుకు ఆ చిన్నారిని కాపాడలేకపోయారు? అని ప్రశ్నించారు. నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం కొత్త ముచ్చుమర్రి గ్రామంలో తొమ్మిదేళ్ల గిరిజన బాలికపై అత్యాచారం, ఆపై హత్య వైఎస్ఆర్ కడప జిల్లా మైలవరం మండలంలోని ఏ.కంబాల దిన్నెలో మూడేళ్ల బాలికపై యువకుడి అత్యాచారం, ఆపై హత్య.. తిరుపతి జిల్లా వడమాలపేటలో మూడున్నరేళ్ల చిన్నారిపై యువకుడు అత్యాచారం, ఆపై హత్య.. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత బాలికలు, మహిళలపై ఇలాంటి ఎన్నో దారుణమైన ఘటనలు జరిగినా, వాటిని మీరు తేలిగ్గా తీసుకుంటున్నారన్నది నిజం.. ఎల్లో మీడియాను వాడుకుని హడావిడి ప్రకటనలు చేయడం ఆ తర్వాత ఆ విషయాన్ని వదిలేయడం.. మీకు రొటీన్ అయిపోయిందని జగన్ మోహన్ రెడ్డి మండిపడ్డారు. అయితే, మిమ్మల్ని ఎవరైనా ప్రశ్నిస్తే వారు మాజీ మంత్రులు అయినా సరే వారి ఇళ్ల మీదకి పోలీసులను పంపి ఒక వ్యూహంతో దాడులు చేయించడం, వారి ఆస్తులను ధ్వంసం చేయడం, వారిపై హత్యాయత్నాలు చేయించడంపై మీకు ఉన్న శ్రద్ధ రాష్ట్రంలో బాలికలు, మహిళలకు రక్షణ కల్పించడంపై లేదని వైసీపీ అధినేత జగన్ పేర్కొన్నారు. మీ ప్రభుత్వంలో హోంమంత్రి లా అండ్ ఆర్డర్‌కు బాధ్యత వహించరు, మీ కుమారుడు ఆయన శాఖలను నీరుగారుస్తూ, అందరి శాఖల్లో వేలుపెడతారు. ఏ మంత్రి దేనికీ బాధ్యత వహించరు.. ముఖ్యమంత్రిగా మీకు ప్రచారం తప్ప మరేమీ పట్టదు.. ప్రభుత్వంలో ఉన్నవారికి ఇప్పుడు ఒకటే పని.. సొంత జేబులు నింపుకోవడం, పబ్లిసిటీ చేసుకోవడమే.. మరి ఇలాంటి దారుణాలపై ఎవరు దృష్టిపెడతారు? అని జగన్ క్వశ్చన్ చేశారు. ఇక, మీరు సృష్టించిన పొలిటికల్ గవర్నెన్స్‌తో, రెడ్‌బుక్ రాజ్యాంగంతో పోలీసు సహా వ్యవస్థలను కలుషితం చేస్తే ఇక లా అండ్ ఆర్డర్ ఎలా ఉంటుంది? ఎలా బతుకుతుంది? అని మాజీ సీఎం జగన్ ప్రశ్రించారు. చిన్నారులకు, మహిళలకు రక్షణ ఎక్కడ నుంచి లభిస్తుంది? మీ పాలనా వైఫల్యాలకు, అసమర్థతకు అభం శుభం తెలియని బాలికలు, మహిళలు బలైపోవాలా? ప్రతిరోజూ భయంతో బతకాలా? పైగా అన్యాయం జరిగిందని ఎవరైనా పోలీస్‌స్టేషన్‌కు వెళ్తే, బాధితులపైనే ఎదురు కేసులు పెట్టి, అన్యాయంగా జైళ్లకు పంపుతున్నారని ఆరోపించారు. తూర్పు గోదావరి జిల్లా బిక్కవోలు మండలం రంగాపురంలో ఒక టీడీపీ నాయకడు మైనర్ బాలికపై అత్యాచారయత్నం చేస్తే, కేసు కట్టి, అరెస్టు చేయాల్సిన పోలీసులు, మూడు రోజులు స్టేషన్ చుట్టూ తిప్పి, చివరకు టీడీపీ నేతల ఒత్తిడితో తమపై హత్యాయత్నం కేసు పెట్టి, జైళ్లకు పంపారని ఆ బాలిక కుటుంబ సభ్యులు వాపోతున్నారు.

# నేడు ఏఐ కీలక సదస్సు

'సర్వజన హితాయ, సర్వజన సుఖాయ'నినాదంతో సదస్సు జరగనుంది. ప్రధానంగా ఏడు వర్కింగ్ గ్రూప్‌లు ఏర్పాటు చేసి వాటిపై కూలంకషంగా చర్చించనున్నారు. అవి ఆర్థిక ప్రగతి, సామాజిక హితానికి ఏఐ; ఏఐ వనరుల ప్రజాస్వామ్యీకరణ; సామాజిక సాధికారతకు చోటు; సురక్షిత, విశ్వసనీయ ఏఐ; మానవ వనరుల పెట్టుబడి; సైన్స్; పుంజుకునే సత్తా, ఇన్నొవేషన్, సామర్థ్యం. ఈ చర్చలన్నీ 'ప్రజలు, భూమి, ప్రగతి' ప్ర్రధానాంశాలుగా సాగుతాయి. పలువురు దేశాధినేతలతో పాటు 500 మందికి పైగా అంతర్జాతీయ స్థాయి ఏఐ సారథులు, 100 మందికి పైగా సీఈఓలు, 150 మంది విద్యావేత్తలు, పరిశోధకులు, 400 మంది సీటీఓలు, ఉపాధ్యక్షులు, దాతలు సదస్సులో భాగస్వాములు కానున్నారు. ఏఐ రంగంలో భారత్‌ను సారథ్య స్థానంలో నిలిపే లక్ష్యసాధనలో భాగంగా ఈ సదస్సును కేంద్రం నిర్వహిస్తోంది. సదస్సును ప్రారంభించి అనంతరం పలువురు దేశాధినేతలు, సీఈఓలు, ప్రముఖులతో కలిసి ఏఐ ఇండియా ఇంపాక్ట్ ఎక్స్‌పో2026ను మోదీ సందర్శిస్తారు. సోమవారం భారత్ మండపంలో ప్రారంభమైన ఎక్స్‌పోకు విశేష ఆదరణ లభిస్తుండటం తెలిసిందే. మధ్యాహ్నం నుంచి అదే వేదిక వద్ద లీడర్ల సదస్సులో ప్రధాని పాల్గొంటారు. దేశాధినేతలు, పలు దేశాల మంత్రులు, ఉన్నతాధికారులు తదితరులు ఇందులో భాగస్వాములు కానున్నారు. పాలన, మౌలిక సదుపాయాలు, సహకారంతో పాటు పలు అంశాలకు సంబంధించి ఏఐలో జాతీయ, అంతర్జాతీయ ప్రాథమ్యాలపై వారంతా మేధోమథనం జరుపుతారు. సాయంత్రం 5:30 నుంచి జాతీయ, అంతర్జాతీయ ఏఐ దిగ్గజ కంపెనీల సారథులు, సీఈఓలతో రౌండ్‌టేబుల్ సమావేశంలో మోదీ పాల్గొంటారు. ఏఐ, సంబంధిత వ్యవస్థల్లో పెట్టుబడులు, పరిశోధనలు, కొలాబరేషన్, సరఫరా వ్యవస్థలు తదితరాలపై వారితో చర్చిస్తారు. ఏఐ సదస్సుకు దేశాధినేతలు, సీఈఓలు, వీఐపీల రాక నేపథ్యంలో ఏఐ ఇండియా ఎక్స్‌పోను గురువారం మూసేయనున్నారు. అయితే ఎక్స్ పోకు లభిస్తు న్న విశేష ఆదరణ నేపథ్యంలో దాన్ని శనివారం దాకా పొడిగించాలని కేంద్రం నిర్ణయించింది. షెడ్యూల్ ప్రకారం ఎక్స్‌పో శుక్రవారం ముగియాల్సి ఉంది. ఏఐ ఇండియా ఇంపాక్ట్ సదస్సులో పాల్గొనేందుకు వచ్చిన పలువురు దేశాధినేతలు, ప్రముఖులకు ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం ఢిల్లీలోని భారత్ మండపం వద్ద స్వయంగా స్వాగతం పలికారు. శ్రీలంక అధ్యక్షుడు అనూర కుమార దిస్సనాయకె, గ్రీస్ ప్రధాని కైరియాకోస్ మిత్సోతకిస్, ఫిన్లండ్ ప్రధాని పెటెరీ ఓర్పో, భూటాన్ ప్రధాని షెరింగ్ గోబ్గే, మారిషస్ ప్రధాని నవీన్‌చంద్ర రామ్ గులాం, క్రొయేషియా ప్రధాని ఆంద్రెజ్ ప్లెంకోవిక్, సెర్బియా అధ్యక్షుడు అలెక్సాండర్ వుకిక్, సీషెల్స్ ఉపాధ్యక్షుడు సెబాస్టియన్ పిళ్లై, ఎస్టోనియా అధ్యక్షుడు అలర్ కరిస్, గయానా ఉపాధ్యక్షుడు భారత్ జగ్‌దేవ్ తదితరులు వీరిలో ఉన్నారు. ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్, ఐఎంఎఫ్ చీఫ్ క్రిస్టాలినా జార్జియెవా తదితరులను కూడా ప్రధాని ఆప్యాయంగా స్వాగతించారు. ఆహూతులందరికీ ఈ సందర్భంగా మేళతాళాలు, పూలు, అక్షింతలతో సంప్రదాయబద్ధంగా ఘనస్వాగతం లభించింది.




# వన్ స్టాప్ సొల్యూషన్ గా జిహెచ్‌ఎంసి మైక్యూర్

## జీహెచ్‌ఎంసీ పౌర సేవలు ఇక ఒకే వేదిక

**పౌర సమస్యల పరిష్కారానికి జీహెచ్‌ఎంసీ 'మైక్యూర్' యాప్ ప్రారంభం**

**లిఅన్ని పౌర ఫిర్యాదులకు ఏకీకృత డిజిటల్ ప్లాట్‌ఫారం**

**లిసానిటేషన్ నుంచి టౌన్‌ప్లానింగ్ వరకు సేవలు అందుబాటు**

**రియల్‌టైమ్ ట్రాకింగ్‌తో ఫిర్యాదులకు వేగవంతమైన పరిష్కారం**

**పారదర్శకత, జవాబుదారీతనంతో కూడిన పాలనకు కొత్త అడుగు**

కాప్రా వార్త మిర్రర్ ఫిబ్రవరి 18: సాంకేతికత దన్నుగా నగర పాలనను మరింత బలోపేతం చేస్తూ, పౌర కేంద్రిత సేవలకు ప్రాధాన్యం ఇస్తూ జీహెచ్‌ఎంసీ 'మైక్యూర్' యాప్‌ను ప్రారంభించింది. ఈ విషయాన్ని జీహెచ్‌ఎంసీ తన ఎక్స్ ఖాతా ద్వారా తెలిపింది. అప్లికేషన్ ప్రత్యేకతలను వెల్లడించింది. నగరంలోని పౌర సేవలను సులభతరం చేసి, ఫిర్యాదుల పరిష్కారాన్ని వేగవంతం చేయడమే ఈ యాప్ లక్ష్యమని అధికారులు తెలిపారు. ఇప్పటివరకు అమల్లో ఉన్న 'మైజీహెచ్‌ఎంసీ' యాప్‌కు బదులుగా రూపొందించిన 'మైక్యూర్' యాప్ ద్వారా అన్ని పౌర ఫిర్యాదు సేవలను ఒకే వేదికపై అందుబాటులోకి తీసుకొచ్చారు. వినియోగదారులకు అనుకూలంగా రూపొందించిన ఇంటర్‌ఫేస్, ఫిర్యాదులపై తక్షణ స్థితిగతుల సమాచారం, పర్యవేక్షణ వ్యవస్థ బలోపేతం వంటి సదుపాయాలతో పారదర్శకత, బాధ్యతాయుత వ్యవస్థను నెలకొల్పడమే లక్ష్యమని వెల్లడించారు. సానిటేషన్, వీధి దీపాలు, రహదారులు, కాల్వలు, టౌన్‌ప్లానింగ్ తదితర అంశాలపై పౌరులు నేరుగా ఫిర్యాదులు నమోదు చేసుకోవచ్చు. వాటి పరిష్కార స్థితిని యాప్ ద్వారా ప్రత్యక్షంగా తెలుసుకునే వీలుంటుంది. ఫీల్డ్ స్థాయి సిబ్బంది నుంచి ఉన్నతాధికారుల వరకు సమన్వయం సాధించేలా బ్యాక్‌ఎండ్ వ్యవస్థను అనుసంధానించామని జీహెచ్‌ఎంసీ అధికారులు తెలిపారు. కేంద్రీకృత డ్యాష్‌బోర్డ్ ద్వారా పర్యవేక్షణ సులభమవడంతో పాటు పనితీరు అంచనా వేయడంలో కూడా ఇది దోహదపడుతుందని పేర్కొన్నారు. పౌర సేవలన్నింటినీ ఒకే డిజిటల్ వేదికపై సమీకరించే 'వన్ స్టాప్ సొల్యూషన్'గా ఈ యాప్ పనిచేస్తుందని, కార్యాలయాలకు ప్రత్యక్షంగా వెళ్లాల్సిన అవసరం తగ్గుతుందని అధికారులు వివరించారు. నగర ప్రజలు 'మైక్యూర్' యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని, తమ సమస్యలను నమోదు చేసి వేగవంతమైన, పారదర్శక పరిష్కారానికి సహకరించాలని జీహెచ్‌ఎంసీ కోరింది. ఈ యాప్ ఆండ్రాయిడ్ (గూగుల్ ప్లే స్టోర్), ఆపిల్ ఐఓఎస్ (యాప్ స్టోర్) వేదికలపై అందుబాటులో ఉంది.

# ఈ ప్రిన్సిపాల్ మాకొద్దు

### - నాణ్యమైన ఆహారం కావాలంటూ రోడ్డెక్కిన విద్యార్థినులు



కల్వకుర్తి వెల్దండ ఫిబ్రవరి 18 వార్త మిర్రర్ ప్రతినిధి:- ప్రిన్సిపాల్ డాం డాం అంటు ప్రిన్సిపాల్ అసభ్యకరమైన మాటలతో మమ్ములను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, నాణ్యమైన భోజనం అందించకుండా పురుగుల అన్నం పెడుతున్నారని ప్రిన్సిపాల్ వైఖరిని ఖండిస్తూ వెల్దండ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు బుధవారం హైదరాబాద్ -శ్రీశైలం ప్రధాన జాతీయ రహదారి పై బైఠాయించి ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పురుగుల అన్నం పెడుతూ, అడిగితే పురుగులను తీసేసి తినండి అంటున్నారని, సమస్య ఎవరికైన చెప్పిన మమ్మల్ని టార్గెట్ చేస్తున్నారన్నారు. ఫెస్టివల్ పార్టీ కానీ, ఫ్రెషర్ పార్టీ కానీ ప్రిన్సిపల్ స్వర్ణ రత్నం మైక్ లోనే అసభ్యకరంగా మాట్లాడుతూన్నారని, పాఠశాలలోని పార్టీలకు డబ్బులకు కలెక్ట్ చేస్తున్నారని ఆవేదన చెందుతున్నారు. పురుగుల అన్నం తిని అస్వస్థతకు గురవుతున్నామని, వారి ఆరోగ్యాలతో ప్రిన్సిపల్ చెలగాటం ఆడుతున్నారని ఆందోళన చెందుతున్నారు. ఈ ప్రిన్సిపల్ మాకొద్దని, వెంటనే తనను సస్పెండ్ చేయాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. ప్రిన్సిపల్ ను సస్పెండ్ చేస్తేనే మేము పాఠశాల వెళ్తామన్నారు. ఎస్సై కురుమూర్తి, పోలీసు సిబ్బంది రహదారి పై ట్రాఫిక్ ను నియంత్రించారు. తమ నుంచి ఏమైనా తప్పు జరిగితే తనను క్షమించాలని పిన్సిపల్ స్వర్ణ రత్నం విద్యార్థులను కోరారు. ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తామని ఎమ్మార్వో కార్తీక్ కుమార్, గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, ఎస్సై కురుమూర్తి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ అలీ, పంచాయతీ కార్యదర్శి గిరి, ఆయా ప్రజా సంఘాల నాయకులు ఉన్నారు

# వార్డు మెంబర్ శిక్షణా తరగతులు.




కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, ఫిబ్రవరి 18.

తెలంగాణ రాష్ట్రంలో ఈనెల 17-2-2026 నుండి 27-2- 2026 రెండు విడతలుగా నిర్వహిస్తున్న వార్డు సభ్యులు శిక్షణ తరగతులకు రాష్ట్రంలోని ప్రతి వార్డు మెంబరు హాజరుకావాలని రాష్ట్ర వార్డు మెంబర్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు జక్కని పరంధాములు అన్నారు. ఇలాంటి శిక్షణ తరగతులు 2007 సంవత్సరంలో నిర్వహించారు. వార్డు సభ్యులకు శిక్షణ ఇవ్వడం ద్వారా వారి యొక్క బాధ్యతలు నిర్వాహణ వారి విధి విధాలు సమావేశాల్లో గ్రామసభల్లో వారి యొక్క పాత్ర ఎలా ఉండాలని ఈ శిక్షణ తరగతులలో నిర్వహణ ద్వారా తెలుస్తుంది. గ్రామాల్లో ఇలాంటి శిక్షణ ద్వారా గ్రామ సమస్యల పరిష్కారానికి ఈ అవగాహన సదస్సులు చాలావరకు ఉపయోగపడతాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వము వార్డు మెంబర్ను గుర్తించి ఎన్నికల సమయంలో హామీ ఇచ్చినటువంటి 2025-2026 సంవత్సరములు గౌరవవేతనం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.



# జర్నలిస్టులు సామజిక బాధ్యతతో పనిచేయాలి.....

### టీయూడబ్ల్యూజే రంగారెడ్డి జిల్లా మీడియా డైరీ ఆవిష్కరణ సభలో మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి.....





శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో రంగారెడ్డి యూనిట్ పాత్ర ప్రశంసనియమని తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం నాడు నాంపల్లి లోని మీడియా అకాడమీ కార్యాలయంలో టీయూడబ్ల్యూజే రూపొందించిన రంగారెడ్డి జిల్లా మీడియా డైరీని రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ, కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సలీమ్, సత్యనారాయణలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఎండి సలీమ్ పాషా అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులకు 5 లక్షల ప్రమాద భీమా కల్పించటంతో పాటు, నియోజకవర్గాల్లో ఆరోగ్య శిబిరాలు నిర్వహించటం గొప్ప విషయం అన్నారు. చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ లో మృతి చెందిన జర్నలిస్ట్ రాములు కుటుంబానికి అండగా యూనియన్ నిలబడటం మంచి పరిణామం అన్నారు.జిల్లాలో చనిపోయిన జర్నలిస్టుల జాబితా ఇవ్వాలని వారి కుటుంబాలకు అకాడమీ ద్వారా సహాయం అందిస్తాం అన్నారు. అదేవిదంగా మృతి చెందిన జర్నలిస్ట్ ల భార్య లకు 5 సంవత్సరాల వరకు 3 వేల రూపాయల పెన్షన్ తో పాటు, 10 వ తరగతి లోపు చదివే పిల్లలకు ప్రతి నెల ఒక వేయి రూపాయలు ఇవ్వటం జరుగుతుందన్నారు.విలేకరులకు సమాజంలో ఎంతో గౌరవం ఉంటుందని, అది కాపాడుతూ సామాజిక బాధ్యతతో పనిచేయాలన్నారు.అదేవిదంగా జర్నలిస్టులు ఆరోగ్యాలను జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. జిల్లా సమగ్ర సమాచారంతో డైరీని రూపొందించిన రంగారెడ్డి జిల్లా శాఖను శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.మీడియా అకాడమీ ద్వారా రంగారెడ్డి జిల్లా జర్నలిస్టులకు శిక్షణ కుడా ఇవ్వటం జరిగిందన్నారు.రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ మాట్లాడుతూ రాష్ట్రం లోనే కాకుండా దేశ వ్యాప్తంగా జర్నలిస్టుల పక్షాన పోరాడే ఏకైక యూనియన్ టీయూడబ్ల్యూజే -ఐజేయూ మాత్రమే అని అన్నారు.రంగారెడ్డి జిల్లాలో విద్య, వైద్య పరంగా యూనియన్ చేస్తున్న కృషిని ఆయన కొనియాడారు.నూతన డైరీ ఆవిష్కరణ సందర్భంగా జిల్లా జర్నలిస్ట్ లకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ షాబాద్ లో మృతి చెందిన జర్నలిస్ట్ రాములు కుటుంబానికి 8 లక్షల సహాయం అందించటం జరిగిందన్నారు. జిల్లా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎం డి సలీమ్ పాషా మాట్లాడుతూ జిల్లా సమగ్ర సమాచారంతో రంగారెడ్డి జిల్లా మీడియా డైరీ 2026 ను రూపొందించటం జరిగిందన్నారు. మీడియా అకాడమీ చైర్మన్ సహకారంతో జిల్లా జర్నలిస్టు లకు రెండు రోజుల శిక్షణా తరగతులు విజయవంతంగా పూర్తి చేసుకున్నట్లు తెలిపారు. అదేవిదంగా రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ సూచనల మేరకు జిల్లా జర్నలిస్టులకు పలు నియోజకవర్గాల్లో ఆరోగ్య శిబిరాలు నిర్వహించినట్లు, రానున్న రోజుల్లో మిగతా నియోజకవర్గాల్లో కూడా పూర్తి చేస్తామన్నారు.ఈ సందర్భంగా మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ, కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డీ లను శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొండా విజయ్ కుమార్ ఆధ్వర్యంలో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, జాతీయ కౌన్సిల్ సభ్యులు ప్రవీణ్, స్టాఫ్ రిపోర్టర్లు జంగయ్య, ఫణింద్ర, జిల్లా ఉపాధ్యక్షులు భీమయ్య,కార్యదర్శులు ఆంజనేయులు,సూర్యనారాయణ,రమేష్, జిల్లా కోశాది కారి శశిపాల్ రెడ్డి,శేరిలింగంపల్లి, రాజేంద్ర నగర్ నియోజకవర్గాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొండా విజయ్ కుమార్, దామోదర్ రెడ్డి, ఎలాక్ట్రానిక్ మీడియా కోశాధికారి మధు,జిల్లా కార్యవర్గ సభ్యులు దర్శనం జంగయ్య, ఇలియాజ్,సీనియర్ రిపోర్టర్లు సుభాష్, శేఖర్,తిరుపతి రెడ్డి,శంకర్, రత్నం, యాసీన్,బస్వారాజ్, ఫరీద్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# యాసంగి పంట పెట్టుబడి సాయం రైతు "భరోసా" నిధులను వెంటనే విడుదల చేయాలి

### బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గోపిడి వెంకటరెడ్డి

చండూరు వార్త మిర్రర్ ప్రతినిధి

యాసంగి పంట పెట్టుబడి సాయం రైతు భరోసా విధులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు చండూరు బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గోపిడి వెంకటరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ సాగు సమయం మించుతున్న నిధులు జమ కాకపోవడం రైతుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. అమలు కాని హామీలతో కాంగ్రెస్ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని విమర్శించారు రైతుల ఖాతాల్లో వెంటనే డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ జానీ. పోలే రవి. యూత్ అధ్యక్షులు రాముడు. సీనియర్ నాయకుడు నేర్లకంటి రాజు సాగర్ తదితరులు ప్రెస్ మీట్ లో పాల్గొన్నారు

# చండూర్ మున్సిపల్ నూతన చైర్మన్ ను సన్మానించిన - ప్రముఖ వ్యాపారి వడ్డేపల్లి సురేష్ సాగర్



చండూర్ వార్త మిర్రర్ ప్రతినిధి

చండూరు మున్సిపాలిటీ నూతన చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన కోడి శ్రీనివాసులు ను పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారి వడ్డేపల్లి సురేష్ సాగర్, నూతన చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా సురేష్ సాగర్ మాట్లాడుతూ చండూర్ మున్సిపాలిటీని అన్ని రంగాలలో ఆదర్శంగా తీర్చిదిద్దాలని కోరారు. పట్టణ విస్తరణకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించాలని తెలిపారు. కోడి శ్రీనివాసులు నాయకత్వంలో చండూర్ మున్సిపాలిటీ మరింత అభివృద్ధి పథంలో పయనిస్తుందని ఆశిస్తున్నానని అన్నారు. కోడి శ్రీనివాసులు స్పందిస్తూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన వారందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ పట్టణ సమస్యల పరిష్కారానికి ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి నిరంతరం కృషి చేస్తానని చైర్మన్ కోడి శ్రీనివాసులు తెలిపారు

# తార్నాక డివిజన్ లో ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు



సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 18 : మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మది నోత్సవం సందర్భంగా తార్నాకలోని ఆటో స్టాండ్ వద్ద ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారత రాష్ట్ర సమితి గ్రేటర్ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ జింకల మల్లేష్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపి కే సీఆర్ బర్త్డే కేకును కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా జింకల మల్లేష్ మాట్లాడుతూ రాదనుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి ప్రజల కలలను నిజం చేసిన నాయకుడు కేసీఆర్ అని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. కేసీఆర్కు జాతిపిత హోదా ఇవ్వాలని డిమాండ్ చేశారు.కేసీఆర్ పాలనలో ప్రతి కుటుంబం లబ్ధి పొందిందని, దేశంలో ఎక్కడా లేని పలు సంక్షేమ పథకాలను తెలంగాణలో అమలు చేసి ప్రతి వర్గానికీ న్యాయం చేశారని కొనియాడారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గుండెల్లి మధుకర్, వేణుగోపాల్ రెడ్డి, సాయి, శ్యామ్, అరుణ్, యాకూబ్, తాకేష్, ఖాజా, స్మిత తదితరులు పాల్గొన్నారు.

# ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిఉత్సవాలను విజయవంతం చేయండి..

### బిజెపి నేత గుండె గణేష్ ముదిరాజ్..



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :

హైందవ స్వరాజ్య స్థాపకుడు, పరాక్రమశాలి మహా వీరుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిద్దాం అని ,వీరత్వం, ధైర్యం, దేశభక్తికి ప్రతీకగా నిలిచిన మహానుభావుడిని స్మరించు కుంటూ నేడు నిర్వహించబడుతున్న ఈ జయంతి వేడుకల సందర్భం గా మియాపూర్ న్యూ కాలనీ నుండి ఉదయం 10 గంటలకు భారీ ర్యాలీ నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం కు కుటుంబ సభ్యులు, స్నేహితులతో సహా విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయవల సిందిగా బిజెపి సీనియర్నాయకులుగుండె గణేష్ ముదిరాజ్ విజ్ఞప్తి చేశారు.

# అల్లీపూర్ లో వైభవంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి రథోత్సవం



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 18

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి జాతర మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ వేడుకకి జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, మాజీ మంత్రి జీవన్ రెడ్డి, రాయికల్ మున్సిపల్ చైర్మన్ కటకం రవి ముఖ్య అతిథులుగా హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. పురోహితులు అంగడి భువనేశ్వర్, విక్రమ్ ఆధ్వర్యంలో వీరికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతరలో భాగంగా నిర్వహించిన రథోత్సవ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పురవీధుల గుండా రథాన్ని లాగుతూ భక్తులు 'ఓం నమశ్శివాయ' అనే నామస్మరణతో అల్లీపూర్ మారుమోగింది. మహిళలు మంగళ హారతులతో రథానికి స్వాగతం పలికి, కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం శ్రీ రాజరాజేశ్వర స్వామి అన్నదాన ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అల్లీపూర్ గ్రామ కార్యదర్శి శేఖర్, గ్రామ సర్పంచ్ ఎంబారీ గౌతమి వెంకటేష్, ఉప సర్పంచ్ గురులింగు వినయ్ కుమార్, ఆలయ అనువంశికులు నామని శేఖర్, లక్ష్మి నర్సయ్య సుమన్, 8వ వార్డ్ మెంబర్ అనుమల్ల రాజ్ కుమార్, వార్డు మెంబర్లు పరశురాం, ప్రశాంత్, సాయికుమార్ , చంద్రశేఖర్, కాంగ్రెస్ నాయకులు మొఖీద్, సాగర్ రావు స్పందన, వేణు, అన్నదాన ట్రస్ట్ దాసారపు వేణు రావు, చిట్యాల భూమయ్య, బాలె చంద్రశేఖర్, సంజీవ్, గంగ శేఖర్ పొట్టవత్తిని నాగభూషణం, అనుమల్ల మల్లేశం, బందారి ముత్తయ్య, కారోబార్ రాజేందర్, గ్రామస్థులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# రాష్ట్ర స్థాయి సి ఎం కప్ పోటీలకు అల్లీపూర్ విద్యార్థినిలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 18

ఇటీవల జగిత్యాల లో జరిగిన జిల్లా స్థాయి సి ఎం కప్ పోటీలలో రాయికల్ మండలం అల్లీపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన టి.అనూష, శేషి ప్రియ,నితీషా, అథ్లెటిక్స్ పోటీలలో ఎన్.షర్మిల బాస్కెట్ బాల్ నందు శ్రీ నిధి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు పోరండ్ల కిరణ్, పీడీ క్రిష్ణ ప్రసాద్ లు తెలిపారు. ఎంపికైన వారు ఈ నెల 20 వ తేదీ నుండి 22 వరకు హనుమ కొండ, నిజామాబాదు లలో జరిగే అథ్లెటిక్స్ బాస్కెట్ బాల్ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఎంపికైన విద్యార్థినిలను గ్రామ సర్పంచ్ ఎంబరీ గౌతమి వెంకటేష్, ఉప సర్పంచ్ వినయ్, ఉపాధ్యాయులు, అభినందించారు.

# మున్సిపల్ చైర్మెన్ కు పోపా ఆధ్వర్యంలో సన్మానం



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 18 జగిత్యాల జిల్లా రాయికల్ మండలం తెలంగాణ రాష్ట్ర విశ్రాంతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన రాయికల్ మున్సిపల్ చైర్మెన్ కట్కం రవీందర్ కు బుధవారం శాలువా తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో గౌరవ అధ్యక్షులు తిరుకోవెల వెంకట నర్సయ్య, అధ్యక్షులు ఏనుగంటి రాములు, కార్యదర్శి బత్తిని నిరంజన్, కోశాధికారి సింగని రాందాస్, అసోసియేట్ అధ్యక్షులు ఆశన్న, ఆర్గనైజింగ్ సెక్రటరీ నర్సయ్య పాల్గొన్నారు.

# మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి శంకుస్థాపనలు

**రైతులకు అండగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉంది**

**జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్**



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 18

జగిత్యాల జిల్లా రాయికల్ మండలశీ తాట్లవాయి, ధావన్ పల్లి గ్రామంలో 10 లక్షల చొప్పున నిధులతో నిర్మించనున్న మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి శంకుస్థాపనలు చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు తిలకం పెట్టీ, బతుకమ్మ ఆడుతూ ఘన స్వాగతం పలికిన మహిళా సంఘ సభ్యులు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాదీ మొదటి నుండి కాంగ్రెస్ కుటుంబం...గత ప్రభుత్వం లో చేసిన పనులకు సైతం మాజీ సర్పంచుల కు బకాయిలు ఇప్పించడం జరిగింది...గత ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తూ నూతన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు రేవంత్ రెడ్డి సర్కార్ అమలు చేస్తుంది. మహిళలు ఆత్మ గౌరవంగా ఉండాలని మహిళా సంఘాల భవనాలకు ప్రభుత్వం ప్రాధాన్యం కల్పించింది. నిరుపేదలకు సొంతింటి కల సాకారం కోసం ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు చేయడం జరిగింది...అందరికీ ఉచిత వ్యవసాయ కరెంట్ అందిస్తున్న కాంగ్రెస్ నేడు 200 యూనిట్ల ఉచిత కరెంట్ ఇండ్ల కు అందిస్తుంది. గ్రామాల్లో పంటల సాగు పెరిగింది. ప్రభుత్వమే అన్ని చేయలేదు. శివారు గ్రామాల రైతులు సైతం కాలువలో పోదలను, పూడిక ను తొలగించుకోవాలి అప్పుడు చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందుతుంది. రైతులకు అండగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉంది. సన్న వడ్లకి బోనస్ విడుదల చేసింది. మహిళలను కోటీశ్వరులను చేయడం తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు మాలోత్ ప్రసాద్, ఆకుల మల్లేశం, ఉప సర్పంచ్ లు బణావత్ రవి, మారుపక నారాయణ, తహసీల్దార్ నాగార్జున, ఎంపీవో సుష్మా, మాజీ జడ్పీటీసీ అశ్విని, మాజీ ఎంపీపీ లావుడ్యా సంధ్యారాణి సురేందర్ నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రావు, కోల శ్రీనివాస్, మాజీ పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, రాయికల్ మున్సిపల్ చైర్మన్ కట్కం రవి, వైస్ చైర్మన్ సౌజన్య శ్రీదర్ రెడ్డి, ఏ ఈ ప్రసాద్, సాగరిక శ్రీనివాస్, రాజు, రవి, శ్రీనివాస్, రాజీ రెడ్డి, ముఖీద్, మహిళా సంఘం సభ్యులు, ప్రజలు, యూత్ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎన్ఐ కలిగిన పత్రికలకు అక్రిడేషన్లు ఇవ్వాల్సిందే

**కదం తొక్కిన పాత్రికేయులు**

**సమాచార భవన్ భవన్ వద్ద జర్నలిస్టుల ఆందోళన**





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, వార్త మిర్రర్, ఫిబ్రవరి 17: కేంద్ర ప్రభుత్వ సంస్థ ఆర్ఎన్ఐ, పీఆర్ జీఐ రిజిస్ట్రేషన్ కలిగిన చిన్న,మధ్య తరహా పత్రికలకు అక్రెడిటేషన్లు ఇవ్వకుండా, ఎంప్యానల్మెంట్ చేయకుండా వివక్ష చూపుతున్న ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ మంగళవారం ఆయా పత్రికల జర్నలిస్టులు హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని సమాచార పౌరసంబధాల శాఖ కమీషనర్ కార్యాలయం(సమాచార భవన్) ఎదుట ఆందోళన చేపట్టారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) ఇచ్చిన "ఛలో సమాచార భవన్" పిలుపు మేరకు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన చిన్న, మధ్య తరహా పత్రికల నిర్వహకులు, పాత్రికేయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ర్యాలీగా వెళ్లిన జర్నలిస్టులు దాదాపు రెండు గంటల పాటు కార్యాలయం ప్రవేశ ద్వారం ఎదుట బైఠాయించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు,రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత స్వరాష్ట్రంలో చిన్న, మధ్య తరహా పత్రికల అణచివేత కొనసాగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ సారి 44 వేలకు పైగా అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు ప్రకటించినప్పటికీ, కేవలం ఎంపానల్మెంట్ అయిన కొన్ని పత్రికలకు,చానళ్ళకు మాత్రమే ఇస్తూ మిగతా పత్రికలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ఎంపానల్మెంట్ తో సంబంధం లేకుండా ఆర్ఎన్ఐ గుర్తింపు ఉన్న అన్ని పత్రికలకు ఆయా పత్రికల సర్క్యులేషన్ ఆధారంగా జర్నలిస్టులందరికి అక్రెడిటేషన్ కార్డులిచ్చే వారని, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఆ పద్ధతిని తుంగలో తోక్కి పత్రికలకు ఎంప్యానల్ ముసుగు తొడిగి, నిబంధనల పేరుతో చిన్న,మధ్య తరహా పత్రికలను పాతాళానికి తొక్కారని మామిడి సోమయ్య ధ్వజమెత్తారు. తెలంగాణ స్వరాష్ట్రంలోనే చిన్న మధ్య తరహా పత్రికలకు, వాటిలో పనిచేస్తున్న జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ తొలి ప్రభుత్వం జర్నలిస్టులకు చేసిన అన్యాయంపై ఆనాడు గొంతెత్తిన ఈనాటి పాలకులు అధికారంలోకి వచ్చి రెండేండ్లయినా...అనేక పత్రికలను ఎంపానల్మెంట్ చేయకుండా జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారనని ఆయన ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే జర్నలిస్టులందరికీ సరైన న్యాయం చేస్తామని నమ్మబలికిన పాలకులు మీడియా అక్రిడిటేషన్ ల విషయంలోనే వివక్ష చూపుతూ చిన్న మధ్య తరహా పత్రికలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన ఆర్ఎన్ఐ,పీఆర్జీఐ గుర్తింపు ఉన్న పత్రికలను ఎంప్యానల్ చేయకుండా రెండేళ్లుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని, కనీసం అక్రెడిటేషన్లు ఇవ్వకుండా అణిచివేస్తున్నారని ధ్వజమెత్తారు. మరోవైపు ఎంప్యానల్ లిస్టులో ఉన్న చాలా పత్రికలను ఆ జాబితా నుంచి తొలగించి జర్నలిస్టులను ఆందోళనకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సందర్భాన్ని బట్టి దరఖాస్తు చేసుకుంటే అడ్వర్టయిజ్మెంట్ తో పాటు అక్రెడిటేషన్ ఇచ్చే వారని, ప్రస్తుతం అడ్వర్టయిజ్మెంట్ల సంగతి దేవుడెరుగు గానీ...కనీసం అక్రెడిటేషన్ కార్డు ఇవ్వకపోవడం దుర్మార్గమని అన్నారు. ప్రభుత్వ వివక్ష కారణంగా స్వరాష్ట్రంలో చిన్న పత్రికల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని, దీని వల్ల ఎంతో మంది సీనియర్ జర్నలిస్టులకు పత్రికల నిర్వహణ భారమవుతుందని అన్నారు. దీనికి తోడు మూలిగే నక్కమీద తాటికాయపడ్డట్టు ఎంప్యానల్‌లో ఉన్న పత్రికలను ఆ జాబితా నుంచి తొలగించడం చాలా భాదాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పునరాలోచన చేసి ఆర్ఎన్ఐ,పీఆర్జీఐరిజిస్ట్రేషన్ కలిగి ఉన్న ప్రతి పత్రికకు అక్రిడిటేషన్ కార్డులు గతంలో మాదిరిగా ఇవ్వాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆయా పత్రికలకు ఎంప్యానల్‌తో సంబంధం లేకుండా నెలకు కనీసం ఒక అడ్వర్టయిజ్మెంట్ ఇవ్వాలని, ప్రింటింగ్ ప్రెస్ కోసం ఒక ఎకరం భూమిని ప్రభుత్వ నామినల్ ధరకు ఇచ్చి ప్రింటింగ్ ప్రెస్ ఏర్పాటుకు రుణ సదుపాయం కల్పించాలని కోరారు. జర్నలిస్టులకు అక్రెడిటేషన్ ఉన్న జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీలో ప్రయాణించేందుకు ఉచిత బస్ పాస్ ఇవ్వాలని, హెల్త్‌కార్డులు,భీమా సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర నాయకులు తన్నీరు శ్రీనివాస్, కె. పాండురంగారావు, పద్మనాభరావు, యర్రమిల్లి రామారావు,హైదరాబాద్ జిల్లా నాయకులు వి.రవికుమార్, శ్రీనివాస్ గౌడ్, బ్రహ్మం, సంతోష్, మేడ్చల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మల్లేశం, గడ్డమీది అశోక్, నాయకులు డప్పు రామస్వామి,శంకర్, శివకుమార్,సంజీవ్ కుమార్, మంజులారెడ్డి, సౌభాగ్యవతి, సుష్మిత, శివపార్వతి, సూర్యాపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పాల్వాయి జానయ్య, హరి ప్రసాద్, వరంగల్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు జక్కుల విజయ్ కుమార్, స్వామిదాస్, నిజామాబాద్ జిల్లా నేతలు కుంచెం శ్రీనివాస్,పానుగంటి శ్రీనివాస్, యార్వ నరేష్,మహాదేవ్ ప్రసాద్ రాజు, నల్గొండ జిల్లా నాయకులు వెలుతురు యాదయ్య, జీడిమట్ల రవీందర్, నాగయ్య, పరమేష్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఐ అండ్ పీఆర్ జాయింట్ డైరెక్టర్ జగన్ కు డిమాండ్లతో కూడిన వినతి పత్రం సమర్పించారు.

# వాసవి సత్రంలో అమ్మవారికి కుంకుమార్చనలు








కీసర, వార్త మిర్రర్, ఫిబ్రవరి 18: కీసరగుట్ట శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి పుణ్యక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీ వాసవి ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రం ఆధ్వర్యంలో బుధవారం అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. పంచామృత అభిషేకము, కుంకుమ అర్చన, ఒడిబియ్యం అనంతరం మహిళలకు పసుపుబొట్ల కార్యక్రమం నిర్వహించారు. ఆడపడుచులు పెద్ద ఎత్తున పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. సత్రం గౌరవ అధ్యక్షులు చింత బాలయ్య గుప్తా, అధ్యక్షులు బెలిదే రమేష్ గుప్తా ఆధ్వర్యంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా అన్నదాన కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షించారు. అన్నదాన కార్యక్రమానికి విరాళాలు అందజేసిన దాతలకు వారు కృతజ్ఞతలు తెలిపారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఆరు రోజులపాటు సుమారు లక్ష మంది భక్తులకు యాత్రికులకు సిబ్బందికి అన్నదానం చేసినట్లు అధ్యక్షులు రమేష్ గుప్త, కోశాధికారి బచ్చు నగేష్ గుప్తాలు తెలిపారు. నంగునూరి సత్యనారాయణ గుప్త ఉత్సవ కమిటీ చైర్మన్ నంగునూరు సత్యనారాయణ గుప్తా, ఉత్సవ కమిటీ కన్వీనర్‌రాయల శ్రవణ్ కుమార్ గుప్తా, కో కన్వీనర్ సముద్ర గుప్తా, ఆర్యవైశ్య సత్రం పాలకవర్గం, ప్రతినిధులు, ఉత్సవ కమిటీ సభ్యులు తిరుమల అనిల్ గుప్తా, జూలకంటి అశోక్ గుప్తా, బల్లి శ్రీధర్ గుప్తా, చెన్నా చక్రపాణి గుప్త, పసుపునురి కేదారేశ్వర గుప్తా, నంగునూరు అశోక్ గుప్తా, ఉప్పల శ్రీనివాస్ గుప్తా పాల్గొన్నారు.

# రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా తార్నాక డివిజన్ ప్రజలకు శుభాకాంక్షలు.. జింకల మల్లేష్




సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 18 : ముస్లిం సోదరులకు, తెలంగాణతో పాటు తార్నాక డివిజన్ లో ఉన్న ముస్లిం ప్రజలకు పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జింకల మల్లేష్ పేర్కొన్నారు.ఇస్లాం మతస్థులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఆచరించే రంజాన్ మాసం పవిత్రతకు ప్రతీకగా నిలుస్తుందన్నారు.ఉపవాస దీక్షలు, ప్రత్యేక ప్రార్థనలు, దైవభక్తితో సాగించే ఈ పవిత్ర మాసంలో ఆధ్యాత్మికత, భక్తి భావం వెల్లివిరుస్తాయని అన్నారు. రంజాన్ మాసం సందర్భంగా ప్రజలు సుఖశాంతులతో, అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని, ప్రజలందరికీ ఆరోగ్యం, ఆనందం కలగాలని సీఎం ఆకాంక్షించారు. ఉపవాస దీక్షలు సందర్భంగా ప్రజలు నియమ నిష్ఠలతో ప్రార్థనలు నిర్వహించి, సోదరభావాన్ని పెంపొందించాలన్నారు.ఈ పవిత్ర మాసం దేశంలో సౌహార్దత, సామరస్యాన్ని మరింత బలపరచాలని, ప్రజల జీవితాల్లో శాంతి, సంతోషాలు నిండాలని జింకల మల్లేష్ ఆకాంక్షించారు.



# తక్కువ పెట్టుబడితో ఈ బిజినెస్ స్టార్ట్ చేయండి! నెలకు రూ.40 వేల ఆదాయం పక్కా!

ఇంటి నుంచే తక్కువ పెట్టుబడితో డిజిటల్ సర్వీసెస్ ఏజెన్సీని ప్రారంభించండి. చిన్న వ్యాపారాలకు సోషల్ మీడియా, వాట్సాప్ మార్కెటింగ్, వెబ్‌సైట్ సేవలు అందిస్తూ నెలకు రూ.30-40 వేల ఆదాయం సంపాదించవచ్చు. కేవలం మీ స్కిల్స్, రూ.40-50 వేల పెట్టుబడితో ఈ బిజినెస్ స్టార్ట్ చేయొచ్చు.ఇంటర్నెట్ వినియోగం పెరిగిన ఈ కాలంలో చిన్న వ్యాపారాలు, షాపులు, స్టార్టప్‌లు తమ వ్యాపారాన్ని ఆన్‌లైన్‌లో ప్రమోట్ చేయాల్సిన అవసరం పెరిగింది. ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని డిజిటల్ సర్వీసెస్ ఏజెన్సీని ఇంటి నుంచే ప్రారంభించవచ్చు. ఈ వ్యాపారానికి ప్రధాన పెట్టుబడి మీ స్కిల్. సుమారు రూ.40--50 వేల పెట్టుబడితో ల్యాప్‌టాప్, ఇంటర్నెట్ కనెక్షన్, కొన్ని డిజిటల్ టూల్స్, అలాగే ఆన్‌లైన్ ట్రైనింగ్ కోర్సులకు ఖర్చు చేయవచ్చు. ఈ ఏజెన్సీ ద్వారా సోషల్ మీడియా మేనేజ్‌మెంట్, వాట్సాప్ మార్కెటింగ్, గూగుల్ బిజినెస్ ప్రొఫైల్ సెటప్, పోస్టర్ డిజైన్, చిన్న వెబ్‌సైట్ నిర్వహణ వంటి సేవలను అందించవచ్చు.ఒక చిన్న వ్యాపారం నుంచి నెలకు రూ.3,000 నుంచి రూ.5,000 వరకు ఫీజు వసూలు చేయవచ్చు. ప్రారంభంలోనే 8--10 క్లయింట్లు దొరికితే నెలకు రూ.30,000 నుంచి రూ.40,000 వరకు ఆదాయం సాధ్యమవుతుంది. ఖర్చులు తక్కువగా ఉండటంతో నికర లాభం ఎక్కువగా ఉంటుంది. ఈ బిజినెస్‌లో సక్సెస్ అవ్వాలంటే నిరంతర అప్డేట్ అవుతూ ఉండడం, కస్టమర్లకు ఫలితాలు చూపించడం, సమయానికి పని పూర్తి చేయడం చాలా అవసరం.ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ గ్రూపుల ద్వారా క్లయింట్లను సంపాదించవచ్చు. ఫ్రీగా ఒకటి రెండు ప్రాజెక్టులు చేసి పోర్ట్‌ఫోలియో తయారు చేసుకుంటే నమ్మకం పెరుగుతుంది. తక్కువ పెట్టుబడి, విస్తృత మార్కెట్, ఇంటి నుంచే పని చేసే సౌలభ్యం కారణంగా డిజిటల్ సర్వీసెస్ ఏజెన్సీ భవిష్యత్తులో మంచి ఆదాయ వనరుగా మారే అవకాశం ఉంది.



# వాట్సాప్‌లో కొత్త సైబర్ స్కామ్! మరీ ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగులే వారి టార్గెట్!

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులను లక్ష్యంగా చేసుకుని 8వ వేతన సంఘం పేరుతో కొత్త వాట్సాప్ సైబర్ మోసం వెలుగులోకి వచ్చింది. జీతాల పెంపు వివరాలు అందిస్తామంటూ మోసగాళ్లు అనుమానాస్పద లింక్‌లు, ఏపీకే ఫైల్‌లను పంపుతున్నారు. వీటిని ఇన్‌స్టాల్ చేస్తే మాల్వేర్ ద్వారా బాధితుల మొబైల్ ఫోన్‌పై రిమోట్ యాక్సెస్ పొంది, బ్యాంకింగ్ వివరాలు దొంగిలించి ఖాతాలను ఖాళీ చేస్తున్నారు. ఇప్పుడు దాదాపు స్మార్ట్‌ఫోన్ వాడుతున్న ప్రతి ఒక్కరూ కూడా వాట్సాప్ వాడుతున్నారు. వాట్సాప్ మన లైఫ్‌స్టైల్‌లో ఒక భాగం అయిపోయింది. ప్రతి మనిషికి ఆధార్ కార్డ్ నంబర్, పాన్ కార్డ్ నంబర్, ఫోన్ నంబర్‌లా.. వాట్సాప్ నంబర్ కూడా మ్యాన్‌డేటరీ అయిపోయింది. ఈ క్రమంలోనే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులను లక్ష్యంగా చేసుకుని మరో కొత్త సైబర్ స్కామ్ వెలుగులోకి వచ్చింది. రాబోయే 8వ వేతన సంఘం పేరిట జీతాల పెంపు వివరాలు త్వరగా అందిస్తామని నమ్మించి, ఉద్యోగుల బ్యాంకు ఖాతాలను ఖాళీ చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి.ఇటీవల పలువురు కేంద్ర ఉద్యోగులకు 8వ వేతన సంఘానికి సంబంధించిన అనుమానాస్పద వాట్సాప్ సందేశాలు రావడంతో, ప్రభుత్వం బహిరంగ హెచ్చరిక జారీ చేసింది. మోసగాళ్లు ఉద్యోగి సవరించిన జీతాన్ని లెక్కిస్తామని చెబుతూ లింక్‌లను పంపుతున్నారు. ఈ సందేశాల్లో ఉన్న లింక్‌పై క్లిక్ చేయగానే వినియోగదారులను ఏపీకే ఫైల్‌ను డౌన్‌లోడ్ చేసి ఇన్‌స్టాల్ చేయాలని కోరుతున్నారు. మొదట ఇది సాధారణ జీతం కాలిక్యులేటర్ యాప్‌లా కనిపించినప్పటికీ, వాస్తవానికి ఇది హానికరమైన మాల్వేర్ అని అధికారులు చెబుతున్నారు. ఈ ఏపీకే ఫైల్‌ను ఒకసారి ఇన్‌స్టాల్ చేసిన తర్వాత, మోసగాళ్లు బాధితుడి మొబైల్ ఫోన్‌పై రిమోట్ యాక్సెస్ పొందుతారు. దాంతో ఫోన్‌లోని సున్నితమైన సమాచారం, బ్యాంకింగ్ వివరాలను దొంగిలించి, అనధికార లావాదేవీలు చేయగలుగుతారు.8వ వేతన సంఘం కోటి మందికి పైగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు సంబంధించినది కావడంతో, దీనిపై ఉన్న ఆసక్తిని మోసగాళ్లు ఆసరాగా తీసుకుంటున్నారు. ఒకసారి ఫోన్ హ్యాక్ అయిన తర్వాత, బాధితులు అది గుర్తించేలోపే బ్యాంకు ఖాతాల నుంచి డబ్బు మాయమయ్యే అవకాశం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు.ప్రభుత్వ ఉద్యోగులకు కీలక సూచనలుప్రభుత్వం ఎప్పుడూ వాట్సాప్ లేదా ఇతర మెసేజింగ్ యాప్‌ల ద్వారా ఏపీకే ఫైల్‌లు పంపదని అధికారులు స్పష్టం చేశారు. తెలియని లింక్‌లు, యాప్‌లు, ఫైల్‌లను డౌన్‌లోడ్ చేయరాదని, జీతం లేదా పెన్షన్‌కు సంబంధించిన సమాచారానికి అధికారిక ప్రభుత్వ వెబ్‌సైట్‌లను మాత్రమే ఉపయోగించాలని సూచించారు. 8వ వేతన సంఘానికి సంబంధించిన అధికారిక వెబ్‌సైట్‌ను ప్రభుత్వం ప్రారంభించింది. వేతనాలు, భత్యాలు, సేవా నిబంధనలపై సూచనలు, అభిప్రాయాలను ఈ వెబ్‌సైట్ ద్వారా స్వీకరిస్తోంది. తాజా సమాచారం కోసం అధికారిక వేదికలను మాత్రమే వినియోగించాలని అధికారులు సూచిస్తున్నారు.